# సత్యసాయి బాలవికాస్

సంపుటి 3 | ఏప్రిల్ 2004 | సంచిక 4

*ఈ సంచికలో . . . . .*


| క్ర.సం. | విషయాలు | పుట సంఖ్య | క్ర.సం. | విషయాలు | పుట సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1. | సాయిమాట | 3 | 10. | పల్లెసీమలు–పిల్లగాలులు | 14 |
| 2. | దీపారాధన ప్రార్థన | 4 | 11. | గళ్ళనుడికట్టు ఫలితాలు | 16 |
| 3. | శుభ శుక్రవారం | 5 | 12. | స్వామికథ | 17 |
| 4. | మాటలగారడీ | 6 | 13. | రియాన్ హ్రెల్‌జాక్ | 18 |
| 5. | ఈస్టర్ ప్రాముఖ్యం | 7 | 14. | ఈనెల బాల | 19 |
| 6. | దీనిభావమేమి తిరుమలేశ | 8 | 15. | మనచారిత్రక పురుషులు | 21 |
| 7. | భగవద్గీత | 9 | 16. | ఉత్తమజీవి | 22 |
| 8. | యజ్ఞం | 9 | 17. | చుక్కలతో చక్కనిబొమ్మ | 23 |
| 9. | బొమ్మలకథ | 12 | 18. | అభిప్రాయవేదిక | 24 |



***Convener*** **:** Smt. Lalitha Omapathi Rao, Convener, Mahila Vibhag, Phone : 23397783
Sri Sathya Sai Seva Organisation, Hyderabad.

***Publisher & Correspondent :*** T.S.N. Rao — ***For Subscriptions Contact this Address.***
F 2, B Block, Brindavan Apartments, Chikoti Gardens,
Begumpet, Hyderabad - 500 016. Tel : 27764253

***Editor*** **:** Dr. M. Lavanya Saraswathi, M.A., M.Phil., Ph.D., Phone : 040 - 23730655

***Cover Design & Illustrations*** **:** Smt. M. Uma Devi, Ph. No. 27760641

***Printed at*** **:** Sairam Printers, Hyderabad. 500 004. Tel : 23232316, 23237598

**చందాలకు చిరునామా :** టి.ఎస్.ఎన్. రావు, ఎఫ్ 2, బి–బ్లాక్, బృందావన్ అపార్ట్‌మెంట్స్,
చికోటి గార్డెన్స్, బేగంపేట, హైదరాబాద్ – 500 0016.

**Single Copy : Rs. 5/-** **సంవత్సర చందా : రూ॥ 60/–** **Annual Subscription : Rs. 60/-**




కాపీలు – 2000

# మనలో మాట

STUVwxyz ధర్మ, శాంతి, ప్రేమ, అహింసలు అనే విలువలను పిల్ల పిల్లలో, పల్లె పల్లెలో పెంచాలన్నదే శ్రీ సత్యసాయి సేవాసంస్థల ఆదర్శం. అయితే ఇవి ఎలా పెంచాలి? దానికి రెండు మార్గాలు, ఒకటి ప్రేమ, రెండు సేవ. ఈ రెండూ పంచడానికి వచ్చింది గ్రామసేవ. ప్రేమను సేవతో పెంచడానికి, సేవను ప్రేమతో పంచడానికి గ్రామసేవే రామ సేవని భావించి గ్రామసేవా కార్యక్రమాలను చేస్తున్నాయి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు. ఈ గ్రామసేవలలో రకరకాల అనుభవాలు కలుగుతుంటాయి. కొన్నిసార్లు సంతోషం, సంతృప్తి, కొన్నిసార్లు అసంతృప్తి, అధికమైన శారీరక కష్టం లాటివి ఎదురవుతూ ఉంటాయి.


ఇటీవల నల్గొండ జిల్లాలో మాల్ మండలానికి గ్రామసేవకు వెళ్ళిన ఒక యూనిట్ వాళ్ళ అనుభవం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. "పల్లె సీమలు..." శీర్షిక క్రింద ఈ పేజిలోవున్న వీళ్ళ అనుభవాన్ని చదవండి. మీకూ ఆశ్చర్యం, ఆనందంతో పాటు అద్భుతంగా కూడా అనిపిస్తుంది. ఇలాంటివి చూస్తుంటే మనకు కూడా గ్రామసేవ చేయాలనిపిస్తుంది. సేవలో ఉండే మాధుర్యం అనుభవిస్తేనే తెలుస్తుంది. ఇందులో తమాషా ఏమిటంటే సేవ చేసినవాళ్ళకూ, సేవ పొందినవాళ్ళకూ ఇద్దరికీ ఆనందమే ఫలంగా లభిస్తుంది. మనకు చేతనయిన సహాయం చేశాము అనే తృప్తిని సేవ చేసిన వాళ్ళు పొందుతారు. మనకు సేవ చేయటానికి, సహాయపడటానికి భగవంతుడు పంపినట్లుగా మన తోటి మనుషులు వచ్చారు, అని సేవ చేయించుకున్నవాళ్ళకు సంతృప్తికలుగుతుంది. అందుకే పిల్లలూ, పెద్దలూ కూడా 'సేవ' అనే భావాన్ని పెంచుకోండి. మీకు అందుబాటులో ఉన్నవాళ్ళకు మీకు చేతనయినంత సహాయం చేయండి. చేద్దాము అన్న భావం కలిగితే చాలు సహాయం చేసే శక్తి అదే వస్తుంది. దేవుడే ఇస్తాడు. ఇలాటి సేవకు ప్రేమతోడయితేనే ఫలం. పేజి(9)లో "యజ్ఞం" కథ తోటివాళ్ళకు 'సేవ' చేయడం అనే దానినే తెలియచేస్తున్నది చూడండి! తోటి వాళ్ళకి సేవ చేయడం అంటే మనకు మనం సహాయం చేసుకోవటమేనని తెలుసుకోండి. సేవ ఎవరి కోసమోకాదు మనకోసమే...

ఇలాటి పవిత్ర భావాలు అందరికీ కలగాలి కదూ. అందుకే...

**చదవండి ! చదివించండి !**
**కొనండి ! కొనిపించండి !**
**"సత్యసాయి బాలవికాస్"**

## సాయిమాట

ఒక వ్యక్తికి అజీర్ణవ్యాధి వచ్చింది. డాక్టరు అతనికి ఆ వ్యాధి నివారణ కావాలంటే ఉప్పు కల్లు నోటిలో పెట్టుకుని దాని రసాన్ని మ్రింగుతూ ఉండాలన్నాడు. అతనికి ఉప్పుముద్ద నోటిలో పెట్టుకొని దాని రసాన్ని త్రాగటం అలవాటు అయిపోయింది. ఒకనాడు అతని బర్త్‌డే వచ్చింది. ఆనాడు స్వీట్స్ తెచ్చి అందరికి పంచాలనుకున్నాడు. అంగడికి వెళ్ళాడు. లడ్డు ఏరీతిగా ఉందో అని కొంత గిల్లి నోట్లో వేసుకున్నాడు. ఉప్పగా ఉంది. ఈ లడ్డూ సరిలేదు, ఆ లడ్డూ సరిలేదు అని అన్ని అంగళ్ళు తిరిగాడు. మిఠాయి ప్రతి అంగడిలో ఉప్పగానే ఉంది. ఉప్పుగడ్డ రహస్యాన్ని ఒక అంగడివాడు గుర్తించాడు. అతని వద్దకు పోయి వీడు 'అయ్యా! నీ లడ్డూ ఎట్లా ఉందో నేను రుచి చూడాలి' అన్నాడు. అతడు "సరే! మీరు ఆ కుళాయి వద్దకుపోయి నోరుకడుక్కుని రండి. ఆ తరువాత నేను లడ్డు రుచి చూపిస్తాను" అన్నాడు. వాడు కుళాయి వద్దకు పోయి నోటిని శుభ్రం చేసుకువచ్చాడు. అప్పుడు లడ్డు మధురంగా ఉంది. అనగా ఏమిటి?



ఎంత పవిత్రమైన దానిని అనుభవించటానికి పోయినప్పటికి మనయందున్న దుర్గుణముల చేత అది దుర్గుణముగానే కనిపిస్తుంది. ఎప్పుడు మనయందున్న దుర్గుణములు పూర్తి పరిశుద్ధి గావిస్తారో అప్పుడు అది సద్గుణముగా మారిపోతుంది. ఈనాటి మానవుడు తన కంటికి ఎర్ర అద్దాలు పెట్టుకుని జగత్తంతా ఎర్రగా ఉందని వాదిస్తుంటాడు. ఇంకొకడు నీలి అద్దాలు వేసుకుని జగత్తంతా నీలిగా ఉందని వాదిస్తుంటాడు. ఆ రెండు అద్దాలు తీసివేస్తే ప్రపంచంలో ఏ వస్తువు ఏవిధంగా ఉందో ఆ సత్యాన్ని చూడగలరు. మానవుడు దుర్గుణాల అద్దాలు వేసుకుని అందరిలో దుర్గుణాలున్నవని భావిస్తాడు. అట్టి అపోహలకు అవకాశం ఇవ్వకండి. అందరిలో మంచినే చూడండి. అందరినీ మంచిగానే భావించండి. మంచిని స్వీకరించండి. ఇలాంటి దృష్టి, శ్రవణము, మాట పరిశుద్ధము కావాలంటే భగవచ్చింతన చేయాలి. కనుక దైవనామాన్ని స్మరించండి.

# దీపారాధన ప్రార్థన



STUVwxyz

**భక్త్యా దీపం ప్రయచ్ఛామి**
**దేవాయ పరమాత్మనే**
**త్రాహిమాంనరకాత్ ఘోరాత్**
**దివ్య జ్యోతిర్నమోస్తుతే.**

**అర్థాలు :-** భక్త్యా = భక్తితో, దీపం = దీపమును, ప్రయచ్ఛామి = వెలిగించుచున్నాను, దేవాయ= దేవునికి, పరమాత్మనే = పరమాత్మునికి, త్రాహి = రక్షింపుము, మామ్ = నన్ను ఘోరాత్ = ఘోరమైన, నరకాత్ = నరకమునుండి, దివ్య = దివ్యమైన (పవిత్రమైన), జ్యోతిః = జ్యోతికి (దీపమునకు), నమోస్తు తే = నమస్కారము.

**భావం :-** పరమాత్ముడైన దేవునికి దీపమును వెలిగించుచున్నాను. ఘోరమైన నరకము నుండి రక్షించు. దివ్యమైన జ్యోతికి నమస్కారము.



## అంతరార్థాలు

**దీపారాధన :**

దీపం అంటే జ్యోతి. జ్యోతి దైవస్వరూపం. జ్యోతి జ్ఞాన స్వరూపం. దైవాన్ని జ్యోతి స్వరూపంగా భావించడం దీనిలో అంతరార్థం. దీపం వెలిగించటం అంటే దైవాన్ని ఆహ్వానించటం. మనలోని అజ్ఞానం అనే చీకటి తొలగి జ్ఞానము అనే వెలుగు నిండాలని దీపానికి నమస్కరిస్తాము.

ఏ కార్యక్రమమయినా జ్యోతి ప్రజ్వలనంతో (దీపం వెలిగించటంతో) ప్రారంభిస్తారు. దీపం వెలిగించటం వల్ల ఆ కార్యక్రమం పవిత్రమై, దివ్యత్వాన్ని పొంది, దైవకృప కలుగుతుందని మన విశ్వాసం. అందుకే దేవుని ముందుకూడా దీపారాధన (దీప ఆరాధన, దీపానికి పూజ) చేసి పూజను ప్రారంభిస్తారు.

STUVwxyz

# శుభ శుక్రవారం (Good Friday)

*– డా॥ వేదాల, హైదరాబాద్.*

శుభ శుక్రవారం అంటే ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ముచ్చటగా జరుపుకొనే మూడు పండగల్లో ఒకటి అనుకొంటున్నారు కదూ! అసలు అది క్రొత్తబట్టలు తొడిగి, పిండివంటలు తిని, ఆనందించే పండుగ కాదు, కాని అత్యంత ప్రముఖమైన రోజు! తిథి, వార, నక్షత్రాలు స్పష్టంగా తెలియవుగాని రెండువేల నాలుగు సంవత్సరాల క్రితం ఒక శుక్రవారం ఏసుక్రీస్తును రోమా ప్రభుత్వం శిలువ వేసింది.

శిలువ వేయడమంటే, ఒక పెద్ద నిలువు మ్రానుపై ఒక అడ్డుదూలం పెట్టి, దానిపై నేరస్థుడిని పడుకోబెట్టి, అరచేతులనూ, పాదాలనూ మేకులతో ఆమ్రానుకు కొట్టి ఊరు బయట మ్రానును నిలబెట్టే వాళ్ళు. ముళ్ళ కొరడాలతో కొట్టేవాళ్ళు. మేకులు వేసిన గాయాలనుండి, వంటిపై కొరడా దెబ్బల గాయాలనుండి రక్తం కారి, ప్రాణం పోయేంతవరకూ అలాగే వదిలేసేవాళ్ళు. ఇంత దారుణమైన మరణదండన చాలా దుర్మార్గపు పని చేసినవాళ్ళకూ, ఖూనీ కోరులకూ, బందిపోటు దొంగలకూ, రాజద్రోహులకూ విధించేవాళ్ళు.

ఏసుక్రీస్తు కరుణామయుడని, జాలిగలిగి రోగులను బాగుచేసేవాడని, చనిపోయిన వాళ్ళను సహితం బ్రతికించేవాడని, ఎవరికైనా ఉపకారమేగాని అపకారం చేయలేదని చాలామందికి తెలుసు. కాని ఆయనకు ఇటువంటి మరణశిక్ష ఎందుకు విధించినట్లు?

ఎందుకంటే, అప్పటి యూదు మతస్థులకీ, సనాతన మోషే ధర్మాన్ని తూ.చ. తప్పకుండా ఆచరించే ఛాందసులకీ, ఆయన మాటలు ఈటెల్లాగా, ఆయన చేష్టలు తమ ప్రతిష్ఠని భ్రష్టుపట్టించేవిగా తోచాయి.

“నేను దేవుని కుమారుడిని. మచ్చలేని గొఱ్ఱెనో, కోడినో బలిఇచ్చి తమ పాపాలను కడుగు కోవడానికి ప్రయత్నిస్తున్న మానవులకు; పాపమెరుగని నేను శిలువలో యజ్ఞపశువుస్థానంలో బలిదానమై ఒక్కమారే పాపవిమోచన కలిగించడానికి భూమిపైకి వచ్చాను. నాయందు విశ్వాసముంచిన వారికి పాపక్షమాపణ, స్వర్గప్రాప్తి కలుగుతాయి” అని ఏసుక్రీస్తు అన్నమాటలు దేవ దూషణగా పరిగణింపబడ్డాయి. ఇది శిక్ష వేయడానికి మొదటి కారణం.

అప్పట్లో ఆయనను అనుసరించే ప్రజల సంఖ్య రోజు రోజుకి పెరుగుతూండటంతో, అలాగే వదిలేస్తే, రోమా ప్రభుత్వాన్ని కూలగొట్టి రాజు అవుతాడేమోననే భయం రెండవకారణం. మరీ మంచి వాళ్ళని చూస్తే చెడ్డవాళ్ళకి కలిగే సహజమైన జుగుప్స మూడవది. ఇవన్నీ కలసి రోమా ప్రభుత్వం క్రీస్తును శిలువ వేసేటట్లు చేశాయి.

39 కొరడా దెబ్బలతో వళ్ళుహూనంచేసి, తలపై ముళ్ళతీగెలు కిరీటంలాగా గుచ్చి, నీవు దేవుని కుమారుడివే అయితే శిలువ మీద నుండి క్రిందికి దిగమని గేలిచేసి, గోలచేశారు.

అంత ప్రాణాంతకమైన బాధను అనుభవిస్తూనే, ఏసు, "దేవా! వీళ్ళు ఏమి చేస్తున్నారో వీళ్ళకి తెలియదు! నేను లేకపోతే వీళ్ళకి పాపవిమోచనలేదన్న సంగతి వీళ్ళకి తెలియదు. వీళ్ళని క్షమించు" అని ప్రార్థించాడు.

అందుకే, ఈ రోజుకికూడా ఎంతో మంది శిలువలో జరిగిన ఈ బలిదానాన్ని గౌరవించి, ఏసుక్రీస్తును దేవునిగా నమ్మి, ఆయనలాగానే తమ తోటివారికి, ప్రేమను పంచి పునీతులవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ శుక్రవారం ఆ దేవుని త్యాగాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

మరి అలా శిలువపై మరణించిన తరువాత ఏమయింది?

(ప్రక్క పేజిలో ఈస్టరు గురించి చదవండి)

---

**మానవసేవే మాధవసేవ. (Service to man is service to God)**

---

## మాటల గారడీ

– కె. సత్యవాణి, విజయనగరం.

1. మ ........ ......... : భగవంతుని అభిషేకించే వాటిలో ఒక ముఖ్యమైనది.
2. మ ........ : వసంత ఋతువులో పూచే పువ్వులు.
3. మ ........ ......... : కష్టాలు, బాధలు ఎక్కువ కాలం లేకుండా ఉండడానికి ఇది కావాలి.
4. ........ ........ ల : పసిపాపలకు హాయినిచ్చేది.
5. ........ ........ ల : వసంత ఋతువులో ఈ గానం ఆనందం.
6. ........ ........ ల : } విశ్వామిత్రుడు శ్రీరామునికి ఆకలి దప్పులు
........ ........ ........ ల : } లేకుండా ఇచ్చిన అస్త్రాల పేర్లు.

(తెలియలేదా, సమాధానం కొరకు 16వ పేజి చూడండి)

# ఈస్టరు ప్రాముఖ్యం

STUVwxyz

డా॥ వి.జి.యమ్. స్వర్ణకుమారి, హైదరాబాద్.

ఏసు చనిపోయిన తర్వాత ఆయన శరీరాన్ని నారబట్టలోచుట్టి, రాతిలో తొలిచిన సమాధిలో ఉంచి, పెద్ద రాతిపలకతో ఆ సమాధిని మూసి, బిగించి (Seal) వేశారు. కాపలాగా కావలివారిని నియమించారు.

మూడవ రోజు ఆదివారం తెల్లవారుతుండగా, ఆయనను అభిమానించిన స్త్రీలు కొన్ని సుగంధ ద్రవ్యాలను తీసికొని సమాధి దగ్గరకు వెళ్ళి చూడగా సమాధిని మూసిన రాయి దొర్లింపబడి సమాధి ఖాళీగా కనిపించింది. ఏసు దేహము కనబడకపోవటంతో ఆందోళన చెందుతున్న స్త్రీలకు, ప్రకాశమైన వస్త్రాలతో దేవదూతలు కనిపిస్తారు. వాళ్ళు ఆ స్త్రీల దగ్గరకు వచ్చి, "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుతున్నారు. ఆయన ఇక్కడలేడు. లేచియున్నాడ"ని చెప్తారు. మనుష్య కుమారుడా? దైవ కుమారుడా? మనుష్యకుమారుడు పాపిష్టులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, శిలువ వేయబడి, మూడవ దినము లేచును. అన్న మాటలు జ్ఞాపకము చేసికొనమని ఆ స్త్రీలతో దూతలు చెప్తారు.

అప్పుడు ఆ స్త్రీలు ఆశ్చర్యంతో ఏసు పునరుత్థానమును గూర్చి ఆయన శిష్యులకు తెలుపుటకు వెళుతుండగా, ఏసు వాళ్ళకి కన్పించాడు. ఆ తర్వాత ఆయన తన పదకొండు మంది శిష్యులతో పాటుగా ఎంతోమందికి కన్పించి తాను ఏసునే నని వాళ్ళ అనుమానాలన్నింటినీ తీర్చి, స్వర్గలోకమున దేవుని వాక్యమును ప్రకటించమని ఆదేశించి పరలోకము ప్రవేశిస్తాడు.

ఏసుక్రీస్తు మానవరూపమును దాల్చి మానవాళి పాపపరిహారార్థం శిలువపై రక్తము చిందించి మరణించి, మరణమును జయించి, తిరిగి లేచిన రోజును ఈస్టరు పర్వదినంగా ఆచరిస్తున్నారు. ఈస్టరు అంటే పునరుత్థానం. ఈ పదం గ్రీకు భాషనుండి వచ్చింది. నిజానికి ఇవి మూడు పదాలు: 1. Anastasis: అనగా **లేపుట,** 2. Anistani: అనగా **లేచుట,** 3. Egeiro: అనగా **లేపబడుట**

బైబిలులోని నూతన నిబంధనలో (New testament) మూడు ప్రత్యేక పునరుత్థానాలను గురించి ఉంది. 1. ఏసుక్రీస్తు, ఆయన శిష్యులు, చనిపోయినవారిని లేపుట, 2. ఏసుక్రీస్తు తనకు తానే మరణమును జయించి లేచుట, 3. మానవజాతి పాపమనే మృత్యువునుంచి లేపబడుట

తొలి మానవజంట ఆదాము, హవ్వలు, దేవుని ఆజ్ఞను ధిక్కరించడం వలన దైవశాపము, తద్వారా మరణం మానవజాతికి సంప్రాప్తించింది. ఈ భూమిమీద పుట్టిన ప్రతి జీవి గిట్టక తప్పదు. బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు, జన్మనిచ్చినవారు కనుమూస్తే ఇలాటి ఆత్మీయులు దూరం అయినప్పుడు ప్రతివారు భరించలేని ఆవేదనకు లోనవుతారు. బ్రతుకు భారంగా అర్థరహితంగా భావిస్తారు. అంతటి వేదనలోను తమ తమ ప్రాణాలమీది మమకారాన్ని మాత్రం వదులుకోలేరు. వారి జీవితాలను ముగించరు.

కాని, సమస్త మానవాళి కోసం ఆ మానవజాతిని పాపం నుండి రక్షించడం కోసం, ఏసుక్రీస్తు తనను తాను శిలువ మ్రాను మీద బలిపశువుగా అర్పించుకున్నాడు. చరిత్ర ఎరుగని ఇంతటి మహోన్నత ప్రేమ, క్షమ, త్యాగం ఇవన్నీ కలగలిసిన దైవత్వాన్ని ఈస్టరు మన ముందుంచుతుంది.

ప్రతి ఒక్కరూ పాపమనే మరణం నుండి లేచి పునరుత్థానుడై దైవసన్నిధిలో పవిత్రమైన జీవితం గడపమని ఈస్టరు ప్రబోధిస్తుంది. అందుకని గుడ్ ఫ్రైడే, ఈస్టరు పండుగలు క్రైస్తవులకు పవిత్రమైన ముఖ్యమైన దినాలు అయ్యాయి. ఈ నెల 9వ తేది గుడ్‌ఫ్రైడే, 11వ తేది ఈస్టరు వస్తున్నాయి.

---

**మానవసేవే మాధవసేవ. (Service to man is service to God)**

---


## "దీని భావమేమి తిరుమలేశ"

ప్రద్యుమ్న, హైదరాబాదు



జవాబు 11వ పేజీలో

## సాంఖ్యయోగము



**అన్నాద్భవంతి భూతాని**
**పర్జన్యా దన్న సంభవః**
**యజ్ఞాద్భవతి పర్జన్యో**
**యజ్ఞః కర్మ సముద్భవః**



**అర్థాలు :** అన్నాత్ = అన్నమునుండి, భూతాని = ప్రాణుల శరీరములు, భవంతి = కలుగుచున్నవి, పర్జన్యాత్ = వర్షమునుండి, అన్నసంభవః = అన్నము సృష్టి అగును, యజ్ఞాత్ = యజ్ఞముల వలన కలుగు అదృష్టమునుండి, పర్జన్యః = వర్షము, భవతి = కలుగుచున్నది. యజ్ఞః = యాగము, కర్మసముద్భవ ః = హోమము వంటి సత్కర్మల నుండి ఏర్పడుచున్నది.

**భావము :** అన్నమునుండి ప్రాణుల శరీరాలు ఏర్పడుతున్నాయి. అన్నము వర్షమునుండి, వర్షము మేఘమునుండి, మేఘము యజ్ఞమునుండి, యజ్ఞము హోమములవంటి సత్కర్మలనుండి ఏర్పడు తున్నాయి. కర్మలు వేదములు ఉపదేశించినవి. అగ్నిలో మంత్రపూర్వకంగా అర్పించిన సమిధలు, ఆహుతులు (పవిత్ర వస్తువులు) పొగల రూపంలో సూర్యుని చేరుతాయి. సూర్యునివలన మేఘములు ఏర్పడి వర్షము వస్తుంది. వర్షంవల్ల పంటలు, పంటలనుంచి అన్నము కలిగి ప్రాణులు జీవిస్తాయన్న మాట! చూశారా! యజ్ఞాలు మూర్ఖమైనవి కావు. మేఘాలకు కారణం అవుతాయని చెప్పవచ్చు. వైజ్ఞానికంగా కూడా సూర్యునివల్లనే నీటి ఆవిరి ఏర్పడి, పొగలతోకూడి మేఘం ఏర్పడుతుందంటారు కదా! అందుకే శాస్త్రానికి, భగవద్గీతకు, వేదానికి కూడా సంబంధం ఉందనుకోవచ్చు కదూ!

కథ :-

## యజ్ఞం

వేసవికాలం వెళ్లిపోయింది. వర్షాలు పడే సమయం కూడా దాటిపోతున్నది. ఎక్కడా ఒక్క చుక్క నీరు లేదు. చేలన్ని బీళ్లుగా మారుతున్నాయి. పోలవరం గ్రామానికి పెద్ద వీరయ్య. రోజూ రైతులంతా రచ్చబండ దగ్గర చేరుతున్నారు. వానలులేవు. కరువుని గురించి వాపోతున్నారు. దిక్కు తోచక పిల్లలకు, ముసలివారికి కొద్దొగొప్పో క్రిందటి సంవత్సరంలో మిగిలిన ధాన్యంతో కడుపు

నింపుతూ, రైతులు గంజితాగి, కాలక్షేపం చేస్తున్నారు. వీరయ్య ఒక రోజు రేడియోలో ప్రకటన విన్నాడు. గవర్నమెంటు వారు కరువు ప్రాంతాల్లోని వారికి నెలకు మనిషికి 30 కిలోల బియ్యం పంపిణీ చేస్తామని, దానికి బదులుగా కృష్ణానది నీటి కాలవల పనిలో వాళ్ళు పని చేయాలని తెలియ చేశారు.



అదివిన్న వీరయ్య తనతోబాటు మరొక పదిమంది రైతులని వెంబడి తీసుకుని గవర్నమెంటు అధికారులను కలుసుకున్నాడు. తమ ఊరిలోని కరువు బాధలను వివరించి తామంతా ఆ పనులకి వస్తామని ప్రతిఫలంగా తమకు బియ్యాన్ని ఇవ్వవలసిందిగా కోరాడు. అందుకు అధికారులు సమ్మతించారు. వీరయ్య మొదటినుండి దైవభక్తి కలవాడు. అందరికి సహాయం చేసే గుణం ఉన్నవాడు. యువకులు, మధ్య వయస్సు వాళ్ళు అంతా పనిలోకి వెళ్తున్నారు. బియ్యం రూపంలో కూలి తెచ్చుకుంటున్నారు. ఊర్లో ఇంకా ముసలివాళ్లు, పనిచేయలేనివాళ్ళు, పిల్లలు కూలికి వెళ్లలేని వాళ్ళు ఇళ్ళల్లోనే వుండిపోతున్నారు. ఇది గమనించిన వీరయ్య తనతోటి వారితో, "యజ్ఞాలు చేస్తే దేవతలు సంతోషిస్తారుట. దేవతలు సంతోషిస్తే వానలు వస్తాయట. మనం పేదవాళ్ళం. మనం చేయగల యజ్ఞం తోటివాళ్ళకు సహాయపడటం మాత్రమే. సత్కర్మలే యజ్ఞయాగాలు. మానవసేవ అనే మహాయజ్ఞం మనం చేద్దాం. మనం తెచ్చుకునే కూలి బియ్యంలో తలా రెండు గుప్పిళ్లు తీసి వాటితో గంజికాచి మన ఊరిలో వారికి పంచుదాం. దానితో ముసలివాళ్లకు, పిల్లలకు కూడా ఆహారం ఇచ్చిన వాళ్లమవుతాం" అని అనేసరికి వీరయ్య మీద ఉన్న గౌరవం చేత అందరూ సరే అంటే సరే అన్నారు.

ఆ రోజునుండే ఆ ఊరిలో చిన్న రకం నారాయణసేవ ప్రారంభం అయింది. ఎట్లాంటి కోరిక లేక అందరికీ సేవ చేయగల్గిన మనస్సుతో ప్రేమపూర్వకంగా చేస్తున్న కార్యక్రమానికి భగవంతుడు "నేను సాక్షీభూతంగా అన్ని గమనిస్తున్నానులే" అన్నట్లుగా అకాశం మేఘావృతమై, నల్లగా మబ్బులు కమ్ముకోసాగాయి. రైతులకు ఆశాకిరణం కనిపించింది. ఎన్నడూ లేనంత వర్షాలు. నేల తల్లి రైతులను దీవించింది. పంటలు బాగా పండి ఊరంతా పాడి పంటలతో కళకళలాడుతున్నది.

ఒకరోజు వీరయ్య వాళ్ళు టి.వి. చూస్తున్నారు. అందులో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యోపన్యాసం వినిపిస్తున్నది. "ఎట్టి కృషియో అట్టి పంట – ఎట్టి పంటయో అట్టి అన్నము – ఎట్టి అన్నమో అట్టి మనస్సు" అదే సమయానికి వీరయ్యగారి ఇంటికి రామయ్య, గోపయ్య వచ్చారు. "వీరయ్య! చూశావా! నీవు చేయించావే మన తోటివారికి సహాయం" అనే యజ్ఞం దాని ఫలితమేనయ్యా మనకీనాడు వచ్చిన పాడి, పంట, సుఖము, సంతోషము. దేవుడిచ్చిన అన్నం తినేకదా మనం బ్రతుకుతున్నాము. కాబట్టి మనం ఈ యజ్ఞాన్ని ఆపకూడదు. ఎప్పుడు ఏదో ఒకవిధంగా మనం తోటివారికి కావల్సిన సహాయం చేస్తూ ఉందాం" అని అన్నారు. అందరూ సంతోషంగా తలలూపారు.

---

**<u>పేజి 8 లో "దీని భావమేమి తిరుమలేశ"</u> – జవాబు :**

మనకు పరిశుభ్రత గురించి చెప్పడం మాత్రమేకాదు చేసి చూపించాలి. మనం చేసే పనులు ఇతరులకు ప్రమాదం కలిగించకూడదు.

సాధారణంగా అరటిపండు తినగానే తొక్కను ఇష్టం వచ్చినట్లు పడేస్తుంటారు కదూ! అరటిపండ్ల బండ్లదగ్గరకూడా చాలామంది పండ్లుకొని, తిని ఎక్కడ పడితే అక్కడ అరటితొక్కలు విసురుతుంటారు. బస్స్టాండుల్లో, రైల్వేస్టేషన్‌లో, మార్కెట్ దగ్గరకూడా ఇలాగే చేస్తుంటారు. ఇలాచేయకూడదు. నడుస్తున్న వాళ్ళు చూడక దానిమీద కాలుపెడితే జారి పడిపోతుంటారు. ఆ పడటం ఒక్కొక్కసారి ఎముకలు విరిగేంత ప్రమాదాన్ని కూడా తేవచ్చు. అందుకని పండుతొక్కలు ఎక్కడపడితే అక్కడ వేయవద్దు. చెత్త వేసే డబ్బాలలాంటివాటిలో వేయండి. డబ్బా లాటిది కనపడకపోతే ఎవరూ నడవనిచోట దూరంగా ఒక పక్కన వేసిరండి. మీరు చేయటమే కాదు ఇతరులకు కూడా చెప్పి చేయించండి. దానితో చాలా ప్రమాదాలు తప్పించవచ్చు కదూ!

# నిజమైన లెక్క

STUVwxyz

– సాయి, హైదరాబాద్.



1. మనుమడు: తాతా ఇప్పుడు నీకెన్నేళ్ళ వయస్సు?
   తాత : రెండేండ్లు నాయనా.



2. “అదేమిటి తాతా! నాకే ఏడేండ్లని అమ్మ చెప్పిందే !! నీవు ముసలివాడివి కూడా కదా ! రెండేండ్లంటున్నావు ఏమిటీ?”




3. తాత: లేదు నాయనా ! నా దేహానికి డెబ్బై ఏళ్ళు. కానీ నేను నా దైవ చింతన మాత్రము రెండేండ్లనుంచే చేస్తున్నాను.

4. దేవుని స్మరణ చేసిన కాలము మాత్రము మన జీవితంలో సార్థకమైనది. అందువల్లనే దైవస్మరణ కల్గిన ఈ రెండేండ్లే నా నిజమైన వయస్సు.



**నీతి : మానవుని ఆయువులో దైవచింతన చేసిన కాలము మాత్రమే ధన్యము. తక్కినదంతయు దండగే.**





# పల్లెసీమలు - పిల్లగాలులు

## మనకంటెముందే మన స్వామి

## (గ్రామసేవలో మా అనుభవం)

### శ్రీ సత్యసాయి సేవా సమితి, హైదరాబాద్.

ఈ మధ్య మా హైదరాబాద్ జిల్లా వాళ్లము సామూహిక గ్రామసేవలు మొదలుపెట్టాము. అంటే సుమారు పది పన్నెండు యూనిట్ల శ్రీ సత్యసాయి సేవా సమితి సేవాదళ్ వారందరూ కలసి ఒక మండలంలోని వివిధ గ్రామాలలో ఒకేసారిగా గ్రామసేవలు చేయటం. దానివల్ల దాదాపుగా ఒక మండలంలో చాలా పల్లెలకు సహాయం చేయగలుగుతాము. ఆ పల్లెలలో వైద్య సహాయం చేయటమేకాకుండా ఆపరేషన్లలాంటివి అవసరమైన పేషంట్లను హైదరాబాద్ తీసుకు వచ్చి వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో చేర్చి, వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి, ఆపరేషన్లు చేయించి, దగ్గర ఉండి తిరిగివాళ్ళ వాళ్ళ స్వగ్రామాలకు చేర్చుతుంటాము. ఈ ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క యూనిట్‌వాళ్ళు ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి గ్రామసేవ చేస్తారు. అన్ని యూనిట్ల సమాచారాన్ని తీసుకుని వైద్యులు అనంతరకార్యక్రమం చేపడతారు.

ఇలాటి పథకంలో క్రిందటి ఏడాది 2003, సెప్టెంబరులో నల్గొండ జిల్లా, మాల్ అనే మండలానికి గ్రామసేవకు వెళ్ళాము. మాతో 100 మంది డాక్టర్లు, 400 మంది సేవాదళ్ సభ్యులు ఉన్నారు. దీనిలో భాగంగా హబ్సిగూడా, హైదరాబాద్ యూనిట్‌వాళ్ళము కొడాసపల్లి అనే గ్రామానికి (మాల్, మండలం, నల్గొండ జిల్లా) వెళ్ళాము. అది వర్షాకాలం. అక్కడికి వెళ్ళాక ఆ ఊరి అసలు పేరు “ఖుదా బక్ష్‌పల్లి” అని తెలిసింది. ఆ పేరుకు “అల్లా అనుగ్రహం (దయ) పొందిన పల్లె” అని అర్థంట. కాని కాలక్రమంలో సామాన్య జనులనోటిలో నలిగి ఆ పేరు కుదాస్‌పల్లిగా ఏర్పడింది. ఆ పేరే చెప్తోంది ఆ ఊరు భగవంతుని అనుగ్రహాన్ని పొందిందని.

మేము వెళ్ళింది శనివారం. సాధారణంగా శని, ఆదివారాలు రెండురోజులు గ్రామసేవ జరుపుతుంటాము. మేము వెళ్ళేసరికి ఆ ఊరిలో రాజకీయ వాతావరణం సరిగ్గాలేదు. ఆ కలతలవల్ల

ఊరివారు మా పనిని సాగనీయలేదు. శనివారం ఏ సేవ మొదలు పెట్టలేకపోయాము. దానికి తోడు వర్షం మొదలయింది. ఆ రాత్రంతా వాన కురిసింది. వర్షానికి ఊర్లో నీళ్ళు నిలబడి బురదవల్ల పనిచేయలేకపోయాము. ఆ పరిస్థితిలో ఆ రాజకీయ కలహాలలో సాయిదేవుని ప్రార్థించడం తప్ప ఏమీ చేయలేకపోయాము. మరునాడు ఆదివారం. వాన కొంత వెలిసింది. సేవ ప్రారంభంఅయింది. బాలవికాస్ గురువులు కొందరు పిల్లలను తీసుకుని ఎక్కడయినా స్థలం దొరికితే బాలవికాస్ జరుపుకుందామని వెతకసాగారు. ఒక ఇంటిలో పెద్ద వరండా కనబడింది. ఆ యింటికి వెళ్ళి అడిగారు. ఆ ఇంటి యజమాని పేరు శర్మగారు. ఆయన ఆ ఊరికి మాజీ సర్పంచట. మా టీచర్లు వెళ్ళి ఇలా శ్రీ సత్యసాయి సేవాసంస్థనుంచి వచ్చాము అని, వచ్చిన పని చెప్పారు. “మీ వరండాలో ఒక మూలగా పిల్లలకు కథలు కబుర్లు చెప్పుకుంటాం” అని అడిగారు. ఆయన ‘ఠాట్ వీల్లేదు పొండి’ అన్నారట. ఏమీ చేయలేక మావాళ్ళు అక్కడినుంచి వచ్చేశారు. వేరే ఎక్కడో, ఎలాగో బాలవికాస్ తరగతులు నడిపారు. మిగిలిన సేవలు కూడా కొన్ని జరిపి, ఎలాగో ఒకలాగ కొంత సేవచేశాము అన్న తృప్తి కొంత, సంతృప్తిగా చేయలేదే అనే అసంతృప్తి కొంత కలిసి, మా అనుభవాలను కలబోసుకుంటూ హైదరాబాద్ చేరాము.

(ఇంకా ఉంది)

---

**మానవసేవే మాధవసేవ.** (**Service to man is service to God**)

---

## పజిల్

చిన్న దానినిగాని
పెద్ద దేవుడిని మోసేస్తా
ఆ దేవుడి నైవేద్యం తినేస్తా
ఏది పెట్టినా కోరికేస్తా
వాసన వెంట పరుగులు తీస్తా

చీకట్లో మూల మూలలు తిరిగొస్తా
ఎవరికి చిక్కక వేధిస్తా
కలుగుల్లో జీవిస్తా
నేనెవరో చెప్పు చూస్తా.

జవాబు 23వ పేజీలో నున్న **చుక్కలతో చక్కని బొమ్మ** గీసి తెలుసుకోండి

# గళ్ళనుడికట్టు ఫలితాలు



“[illegible] - మదికిచ్చు ప్రేరణ” ఫిబ్రవరి, 2004 సంచికలో ఇచ్చిన గళ్ళనుడికట్టును నింపి పంపిన వాళ్ళలో నలుగురు బహుమతులు గెలుచుకున్నారు. బహుమతి పొందినవారి ఉత్సాహాన్ని అభినందిస్తున్నాము. కాని పూర్తి రైటుగా నింపి ఎవ్వరూ పంపలేదని చెప్పడానికి విచారంగా ఉంది. కష్టంగా ఉంది కాబోలు కష్టంగా ఉన్నా చాలామంచి ప్రయత్నం చేసి, (1,2 చిన్న చిన్న తప్పులు చేసినా) చివరి వరకు సాధించిన వాళ్ళ ప్రయత్నాన్ని అభినందిస్తూ, ప్రోత్సాహకంగా ఈ బహుమతులు అందిస్తున్నాము. ముందు ముందు ఇంకా ఉత్సాహంగా సరైన సమాధానాలతో పాల్గొంటారని ఆశిస్తున్నాము.

1వ బహుమతి - డి.వి.వి.ఎన్.ఎస్. మణితేజ, అమలాపురం. (1 సంవత్సరం చందా)

2వ బహుమతి - యమ్. సత్యసాయిగోపాల్, కావలి., జి. సరస్వతి, వీరఘట్టం, శ్రీకాకుళం (6 నెలల చందా) 3వ బహుమతి - డి.వి. గాంధి, ఆకువీడు, (ప.గో.) (3 నెలల చందా)


**గమనిక :** గెలుపొందినవాళ్ళు చందాదారులు అయిఉంటే మీ సభ్యత్వం నం. తెలియచేయండి. మీ గడువు పూర్తి అయిన నెలనుంచి మీ బహుమతి నెలలకు చందా పొడిగించబడుతుంది. సభ్యులుకానివాళ్ళకు ఏప్రిల్ నెలనుంచి పత్రిక పంపబడుతుంది. బహుమతి పొందినవాళ్ళు మీరు చందాదారులు అయినదీ కానిదీ వెంటనే **ఎడిటర్‌కు** తెలియచేయండి.

---

6వ పేజి **మాటలగారడీ** జవాబులు : 1. మధువు, 2. మల్లె, 3. మఱపు
4. ఊయల, 5. కోకిల, 6. బల, అతిబల.

# స్వామి కథ -28 (సీరియల్)

1940 వ సం॥ అక్టోబర్ 20వ తేదీన మామూలుగా స్కూలుకు వెళ్ళిన సత్యం హఠాత్తుగా వెనుకకు వచ్చేశాడు. ఇంటికి వచ్చి పుస్తకాలు అవతల పడేసి గడపలో నిలబడి, ఉన్నట్టుండి "నేను మీ సత్యాన్ని కాను. నేను సాయిబాబాను. నా అవతార కార్యక్రమానికి సమయం వచ్చింది. నేను ఇల్లు వదిలి వెళ్తున్నాను" అంటూ గట్టిగా అరిచి చెప్పసాగాడు. ఆ అరుపులు విని ఏమయిందా? అని లోపలినుంచి వాళ్ళ వదిన బయటకు వచ్చింది. ఆమె కళ్ళకు సత్యం తల చుట్టూ ఒక దివ్యమైనకాంతి కనిపించింది. ఆవిడ ఆశ్చర్యపోయింది. "నేను మీ వాడినికాను. నామాయ వీడింది. నా భక్తులు నన్ను పిలుస్తున్నారు. ఒక్కక్షణం కూడా ఇంట్లో ఉండలేను. నేను సంకల్పించిన కార్యక్రమం ప్రారంభించాలి. నేను వెళ్తున్నాను" అని అన్నాడు సత్యం.



ఇంతలో శేషమరాజుగారు వచ్చారు. ఆయన కూడా ఈ మాటలు విన్నారు. పక్కింట్లో ఉండే నారాయణ శాస్త్రి అన్న ఆయన వచ్చారు. ఆయనకు కూడా ఆ బాలుడి శిరస్సు చుట్టూ దివ్యకాంతి కనిపించింది. ఆయన సత్యం కాళ్ళకు నమస్కారం చేశాడు. శేషమరాజుగారు ఆశ్చర్యపోయారు. 14 ఏళ్ళ పిల్లవాడు భక్తులు, భగవంతుడు, కర్మలు – మాయ' అనే పెద్దమాటలు అనడము విని ఏమి చెయ్యాలో తెలియక "నిన్ను మన తల్లిదండ్రులు నాకు అప్పగించారు. నిన్ను వాళ్ళకు తిరిగి అప్పజెప్పడం నా బాధ్యత. వాళ్ళను పిలిపిస్తాను. అప్పటి వరకు ఉండు. ఇప్పుడెక్కడికీ వెళ్లిపోవద్దు" అని కోరుకున్నారు. సరేనని ఊరు వదలి వెళ్ళకుండా చుట్టూ ఉన్న జనంతో బయటకు వెళ్ళాడు. సత్యం ఇంటిలోకి రాలేదు. కానీ ఊరు వదిలి వెళ్ళలేదు. ఆ ఊర్లో ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ (Income Tax Officer) గారి బంగళా తోటలోకి వెళ్ళి చెట్టుక్రింద ఒక రాతిమీద కూర్చున్నారు ఆ బాలసాయిబాబా. వెంటవచ్చిన జనం చుట్టూ కూర్చున్నారు.

సత్యం చరిత్ర తెలిసినవాళ్ళు ఆయన సాయిబాబాయే అని నమ్మారు. ఆయన దగ్గరికి జనం గుంపులు గుంపులుగా రావడం మొదలుపెట్టారు. (ఇంకా ఉంది)

ఆఫ్రికా ప్రజలకు "త్రాగునీరు" అందిస్తున్న అద్భుత బాలుడు

# రియాన్ హ్రెల్‌జాక్

– విద్యాశేఖర్, సికింద్రాబాద్.

చిన్నారి 'రియాన్' పట్టుదలకు 'వాటర్–కెన్' సంస్థ అధికారులు అబ్బురపడ్డారు. అంతేకాదు, ఆ రెండువేల డాలర్లతో 'ఉగాండా' ఉత్తరప్రాంతంలోని 'డిట్వాల్‌కౌంటీ' లో 'అంగోలో ప్రైమరీ స్కూలు' ఆవరణ ప్రక్కనే ఒక త్రాగునీటి బోర్‌వెల్, పంపు ఏర్పాటుచేశారు. ఆవిధంగా 1999 జనవరిలో మొదటి 'రియాన్' బోర్‌వెల్ ప్రారంభమైనది. అంటే, తన క్లాస్ టీచర్ 'ఉగాండా' గురించి చెప్పిన సంవత్సరకాలంలోపే 'రియాన్' పట్టుదలగా అనుకొన్నది సాధించాడు. అంతే, ఇక వెనక్కి తిరిగి చూసుకోలేదు 'రియాన్'. అప్పటినుండీ తన 'రియాన్ ఫౌండేషన్' సంస్థద్వారా రియాన్ ఆఫ్రికాలో ఉగాండాతోపాటు ఇథియోపియా, టాంజానియా, నైజీరియా, మలావీ వంటి అనేక దేశాలలో, కొన్నివేల త్రాగునీటి బోర్‌వెల్స్ ఏర్పాటుచేసి, కొన్ని లక్షల మందికి శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నాడు.



'రియాన్' అద్భుతాల గురించి తెలుసుకొన్న అనేక అంతర్జాతీయ సంస్థలు, అతనికి తమ మద్దతు, సహకారం, విరాళాలూ పూర్తిగా అందించాయి. కెనడాలోని ఆ సంస్థలు – "CPAR", "CUSO", "CIDA" (కెనడా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ), 'ఫ్రీ–ద–ఛైల్డ్'వంటివి ఇప్పటివరకూ దాదాపు 10 లక్షల డాలర్ల ఖర్చుతో, ఆఫ్రికాలోని అనేక పేద ప్రాంతాల్లో నీటి సేవలతోపాటుగా– 'రియాన్' బోర్‌వెల్స్ ఏర్పాటైన చోటల్లా – పిల్లలకు ఆరోగ్య, వైద్య, పరిశుభ్రతా సేవలు, విద్యాసేవలు (పుస్తకాలు, స్కూలుకిట్స్ ఉచితంగా పంపిణీ మరియు క్రొత్త తరగతి గదులు నిర్మించి ఇవ్వడం, ఆటవస్తువులు ఇవ్వడం వంటివి) ఎన్నో సేవలు "రియాన్ ఫౌండేషన్" ద్వారా అందిస్తున్నాయి.



తరువాయి 20వ పేజిలో...

హానిమన్ జన్మదినం

10.04.1755

# "హోమియో పితామహ"



సమర్పణ : పలివెల సుబ్బారాయుడు, హైదరాబాద్.

పిల్లలకు అలోపతి మందు బిళ్ళలు (Tablets) మ్రింగుటమంటే నచ్చదు. కాని హోమియో గుళికలంటే ఎంతో ఇష్టపడతారు.



అట్టి సులువైన హోమియో వైద్యచికిత్సను ఆవిష్కరించిన మహనీయుడు డాక్టర్ సి. ఎఫ్. శామ్యూల్ హానిమన్. హానిమన్ 1755 సం॥ ఏప్రిల్ పదవతేదీన జర్మనీలోని మినెస్స్ నగరంలో పేదకుటుంబంలో జన్మించాడు. తండ్రి చేసే పింగాణీ వ్యాపారంలో పగలు తోడ్పడేవాడు. రాత్రిళ్ళు కష్టపడి చదివేవాడు. బడిలో కట్టవలసిన జీతాలు ఉపాధ్యాయులే కట్టి అతని చదువు ఆగకుండా సహాయపడేవారు. 1779 సం॥లో వైద్యవిద్యలో పట్టాపొందాడు. 1783లో హెనేరిటా కుప్లర్‌ను వివాహం చేసుకున్నాడు.

హానిమన్ కాలం నాటికి వైద్యరంగంలో క్రీ.శ. 130–200 మధ్యకాలంలో గేలెన్ చెప్పిన సూత్రాలే ప్రమాణంగా ఉండేవి. రోగాలు కలిగించే పదార్థాలను శరీరం నుండి బహిష్కరించడమే వ్యాధి నివారణకు మార్గమని నమ్మేవారు. పైత్య జ్వరం వస్తే పసరుకక్కించేవారు. ఉదరంలో రోగం వస్తే వాంతులు చేయించేవారు. ఆ విధానంలో రోగులను బాధలకు గురిచేయటం నచ్చక హానిమన్ తన వైద్యవృత్తిని మానుకొని వైద్యపుస్తకాలను అనువదించి దానిపైవచ్చే ఆదాయంతో జీవయాత్ర సాగించేవాడు.

హానిమెన్ సింకోనా బెరడును తన మీదనే ప్రయోగించుకుని మలేరియా జర్వం తెచ్చుకున్నాడు. కాబట్టి సింకోనా మలేరియాను నివారించగలదని నిర్ణయించాడు. ఈ సారూప్యాలు సారూప్యాలను సరిదిద్దుట అన్నది ప్రకృతి సహజమని సూత్రీకరించాడు. సారూప్యతా నియమం ద్వారా వ్యాధుల నివారణ చేసే విధానానికి "హోమియోపతి" అని నామకరణం చేశాడు. ఈ వైద్యవిధాన నిర్ణయాలకు తనమీద, తన కుటుంబసభ్యులమీద, తన శిష్యులమీద మందుల ప్రయోగాలు చేసేవాడు. తను సాధించిన ఫలితాలను "మెటీరియామెడికా ప్యూరా" అనే గ్రంథంలో తను కనుగొన్న వైద్యసూత్రాలను "ఆర్గనాన్ ఆఫ్ మెడిసిన్" అనే గ్రంథంలో హానిమన్ వివరించాడు. ఈయన వ్రాసిన ఈ గ్రంథాలు ఈ నాటికీ హోమియో వైద్యవిధానంలో ప్రామాణికగ్రంథాలు.

అయితే సమకాలీన వ్యక్తుల వ్యతిరేకత కారణంగా, హానిమన్ లీప్జిగ్ (Leipzig) పట్టణం వదలి వెళ్ళాల్సి వచ్చింది. 1835లో భార్య చనిపోతే, రెండవభార్య మెలను తాహేర్విల్లేను వివాహమాడాడు. ఆమె సాయంతో ఫ్రాన్సు వెళ్లాడు. 1843 జూలై 2న మరణించాడు. ఆయన భౌతికకాయాన్ని రాజవంశీయుల స్మశానవాటికలో ఖననం చేశారు. ఆయన సమాధిమీద, "నేను ఎప్పుడూ వృధాగా జీవించలేదు" అని వ్రాసి ఉంటుంది. హానిమన్ నిజంగా వృధాగా జీవించలేదు. హానిమన్ మరణానంతరం ఆయన గొప్పతనం గుర్తించారు ప్రజలు. రోగులపట్ల ఆయనకు గల ప్రేమ చాలాగొప్పది. ఎప్పుడూ వృధాగా జీవించని ఆ ప్రేమ మూర్తి జీవితం ఆదర్శప్రాయం. ( ఆయన కీర్తిశేషుడు అయిన తేది 2.7.1843)

ఆధారం : 1. సైన్సు వైతాళికులు (ప్రసిద్ధ ప్రపంచశాస్త్రవేత్తలు) రచయిత : శ్రీ నాగసూరి వేణుగోపాల్.

2. 10.4.2003 గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'నవ్య' లో రెండవపేజీలోని "మహోన్నత వైద్యుడు హానిమన్" వ్యాసం. (వ్యాస రచయిత : డా॥ పి.ఎస్. కృష్ణమూర్తి, కలకత్తాలోని హోమియోపతి వైద్య సంస్థకు ఛైర్మన్)

---

18వ పేజి తరువాయి...

స్వయంగా 'రియాన్' దేశ విదేశాల్లో తిరిగి, ఆయా ప్రభుత్వాల నేతలు, మరియు అధికారులను కలిసి వారికి ఆఫ్రికాలో త్రాగునీరు, ఇతర సేవల అవసరం గురించి వివరిస్తున్నాడు. కొన్ని వేలమంది స్కూలు పిల్లలను స్వయంగా కలిసి, వారిలో సేవాభావాన్ని, ప్రేమనూ, ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నాడు 'రియాన్ హ్రెల్‌జాక్'. ఇప్పుడు అతని వయసు 11 సం॥లు మాత్రమే! తన జీవితంలో ఆఫ్రికాలోనే స్థిరపడి అక్కడివారికి సేవచేస్తు తను స్థిరపడాలని అతని భావన! 'వాటర్ ఇంజనీర్'గా తయారవ్వాలనేది అతని కోర్కె!

ఈ చిన్నారి 'రియాన్'ని 'కెనడా' ప్రభుత్వం అత్యంత గొప్ప 'జాతీయ యువతా ఎవార్డ్'తో సత్కరించింది, 'కెనడా' దేశం గర్వించదగ్గ గొప్పవారి సరసన 'కెనడా హాల్ ఆఫ్ ఫేమ్'లో 'రియాన్' కి స్థానం కల్పించి శాశ్వతంగా గౌరవించింది 'కెనడా'!

బాలలూ! అలాంటి 'రియాన్ హ్రెల్‌జాక్' "శ్రీ సత్యసాయి సంస్థ"లతో ఒక పవిత్ర సంబంధం కలిగియున్నాడు. అదేమిటో తెలుసుకోవాలని మీకు కుతూహలంగా ఉంది కదూ! రాబోయే 'బాలవికాస్' సంచికలలో ఆ వివరాలు చెప్పుకొందాం!

# సుభాష్ రాజకీయరంగ ప్రవేశం



సమర్పణ: పలివెల సుబ్బారాయుడు, హైదరాబాద్.

1920లో నాగపూర్‌లో జాతీయ మహాసభ జరిగింది. గాంధీమహాత్ముడు అహింసనే ఆయుధంగా చేసుకుని భారతీయ స్వాతంత్ర్యపోరాటం సాగించాలని భారతీయులను ఆదేశించాడు. ఇంగ్లాండు నుంచి అప్పుడే భారతదేశానికి తిరిగివచ్చిన సుభాష్ ఈ స్వాతంత్ర్యపోరాటంలో తనశక్తివంచన లేకుండా పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. తన జీవితాన్ని దేశానికే అంకితం చేయాలని నిశ్చయించు కున్నాడు. గాంధీజీని కలిసి ఆయన ఆశీస్సులు పొందాడు. గాంధీజీ సలహామీద చిత్తరంజన్ దాస్‌ను కలిశాడు. చిత్తరంజన్‌దాసుకు సుభాష్‌చంద్రుడు చాలా నచ్చాడు. అప్పటి నుంచి వాళ్ళిద్దరూ చాలా అన్యోన్యంగా గడిపారు. రాజకీయరంగంలో ఆ ఇద్దరికీ గురుశిష్య సంబంధం ఏర్పడింది. ఉత్తమమానవులను, దేశభక్తులను తయారుచేయడానికి ఉపాధ్యాయవృత్తే సరిఅయినదని గుర్తించి చిత్తరంజన్‌దాస్ ఒక విద్యాలయం స్థాపించాడు. దానికి ప్రధానోపాధ్యాయుడిగా సుభాష్‌ను నియమించాడు. స్వాతంత్ర్య ఉద్యమదీక్షతో ఎంతో మంది యువకులు చదువులు మానేసి గాంధీగారి ఉద్యమంలో చేరారు. అటువంటి వాళ్ళకోసం ఇలాంటి విద్యాలయాలను నాయకులు స్థాపించారు.

**స్వరాజ్య సేవా సంఘ్ స్థాపన:** వివేకానందుని బోధనలతో ప్రభావితుడై "ఉత్తమ మానవులను తయారుచేయుటయే నా ధ్యేయ"మని సుభాష్‌చంద్రుడు చాలా సమర్థతతో పనిచేసేవాడు. ఆంగ్ల ప్రభుత్వాన్ని ఎదుర్కోగల వీరులను భక్తి శ్రద్ధలతో తయారుచేశాడు. దేశంకోసం జీవితం అంకితం చేసుకోగల యువకులతో "స్వరాజ్య సేవాసంఘము" అనే సేవాదళాన్ని తయారు చేశాడు. ఈ సేవాదళ్ శాఖలు వంగరాష్ట్రం అంతటా అతివేగంగా వ్యాపించాయి. దేశమాత సేవకు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడానికి, బ్రిటిష్ ప్రభుత్వచర్యలను ఎదిరించడానికి, శిక్షలు అనుభవించడానికి ఈ యువకులు ఎప్పుడూ సిద్ధంగా ఉండేవాళ్ళు. వాళ్ళను అలా తీర్చిదిద్దిన ఘనత సుభాష్ చంద్రుడిదే అని చెప్పాలి.

(ఇంకా ఉంది)

# ఉత్తమ జీవి

STUVwxyz

– పి.పి.యస్. శర్మ, సికిందరాబాదు.

ఇలా అందరి అభిప్రాయాలనూ వినిన పిదప కృష్ణదాసుడు శిష్యులతో ఇలా అన్నాడు. "ఈ ప్రశ్నకు సరియైన సమాధానం ఏమిటో మీ స్వానుభావం ద్వారానే గ్రహించాలని నేను కోరుతున్నాను. అందువలన ఒకరు పావురం, ఒకరు సింహం, ఒకరు నెమలిగా, ఒకరు మనిషిగా అరణ్యంలో ఒక సంవత్సర కాలం గడిపిరండి. యదార్థం మీకే బోధపడుతుంది. అందుకు శిష్యులు నలుగురూ అంగీకరించారు. వెంటనే గురువుగారు వాళ్ళను పావురంగా సింహంగా నెమలిగా మార్చేశారు. సునీతుడు మానవుడిగానే ఉన్నాడు. గురువుగారి వద్ద శలవు తీసుకుని నలుగురు శిష్యులు తలోదారినా వెళ్ళిపోయారు.



పావురంగా మారిన దయాసాగరుడు తన కొత్త శరీరం చూసుకుని మురిసిపోయాడు. రెక్కలు విప్పుకుని హాయిగా ఆకాశంలోకి ఎగిరిపోయాడు. ఇలా సంవత్సరకాలం పూర్తికావటంలో కృష్ణదాసుడు తన నలుగురు ప్రియశిష్యులు ఎలా వున్నారో తెలుసుకునేందుకు అరణ్యం వైపు వెళ్ళాడు.

ఒక చెట్టుకొమ్మమీద మూలుగుతూ పావురరూపంలోవున్న దయాసాగరుణ్ణి 'ఎలావున్నావు ఓ దయాసాగరా', అంటూ ప్రశ్నించగా ఆతడు బాధతో 'గురువుగారూ! వందనాలు. లేచి మీ పాదాలకు నమస్కరించలేని దుస్థితిలో ఉన్నాను. క్షమించండి. ఈ పక్షిరూపంలో కొన్నాళ్ళు చాలా హాయిగా స్వేచ్ఛగా విహరించాను. కాని ఒకనాడు ఒక గ్రద్ద నా కుడి రెక్కను పట్టి పీడించింది. ఆ రెక్క విరిగిపోవటంచేత కదలలేక ఈ చెట్టు మీద తిండితిప్పలు లేక అలమటిస్తున్నాను. రెక్కాడితేగాని డొక్కాడదుకదా. పగవారికైనా (శత్రువుకైనా) ఈ పాడు పక్షి జీవితంవద్దు" అంటూ రోదించాడు.

గురువుగారు ఆ పావురంపై మంత్రజలం చల్లాడు. దయాసాగరుడు తన నిజరూపం ధరించి సంతోషం పొందాడు.

(ఇంకా ఉంది)




# చుక్కలతో చక్కనిబొమ్మ పజిల్

'జూ' లో నన్ను వింతగ చూసి

పిల్లల కిష్టం నా బొమ్మ

# చుక్కలతో చక్కని బొమ్మ



## అభిప్రాయవేదిక



# ముఖచిత్రం అందించే సందేశం

(గత సంచిక తరువాయి)

"ప్రవచన ప్రభాకర, ఉపన్యాస కేసరి, భాగవతరత్న"
జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ, ఎం.ఏ., విశాఖపట్టణం.

మన ముఖచిత్రంపైనున్న సూర్యునిలోని బాబాయే సద్గురువు. ఆయన నుండివచ్చే కిరణాలే జ్ఞానకిరణాలు. అవే సదుపదేశాలు. సూర్యునకు చెరువుకు మధ్యనున్న వెలుతురే మానవునకు అవసరమైన జ్ఞానం. దానిని బాలురకు అందించేది "సత్యసాయి బాలవికాస్" కనుక దానిని ఆ వెలుగులో పత్రిక పేరుతో ప్రకటించారు. ఇక కాలజ్ఞానంకూడా మనకు అవసరమే కనుక, నెల పేరు, మాసపత్రిక అనే అక్షరాలుకూడ ఆ జ్ఞానరూపమైన తెల్లరంగులోనే ముద్రింపబడినాయి.

దానిక్రిందనున్న చెఱువే సంసార సరోవరం. ఐహికబంధాలకు, ఇహలోకానికి అది సంకేతం. అందులో విరిసిన, అరవిరిసిన, మొగ్గదశలలో ఉన్న పద్మాలే వివిధ జ్ఞానస్థాయిలలో ఉన్న బాలురు, లేక జీవులు.

సూర్యునకు బాగా దగ్గరగా ఉన్న కమలం పూర్తిగా వికసించి ఉంది. అంటే గురూపదేశాన్ని మిక్కిలి ఆసక్తితోవిని, దానినాచరించిన విద్యార్థి గురువుకు దగ్గరై అధిక మనోవికాసాన్ని అందుకుంటాడని అర్థం. ఇందులో ఉదాహరణం.

ద్రోణాచార్యునికి వందమంది కౌరవులు, ఐదుగురు పాండవులు, కన్నకొడుకు అశ్వత్థామ కూడా అస్త్రవిద్యాభ్యాసన విషయంలో సమానులైన శిష్యులే. అస్త్రవిద్యాభ్యాసం పూర్తిఅయింది. అస్త్రవిద్యా పరీక్ష జరిగింది. అందరిలోకి అర్జునుడొక్కడే అస్త్రవిద్యాప్రావీణ్యంలో అత్యుత్తముడుగా నిర్ణయింపబడ్డాడు. ఎందువలన? అతడు గురువు నేర్పిన విద్యను గురువువద్ద మాత్రమే సాధించి ఊరుకోలేదు. చెప్పినంత వరకే చాలునని విశ్రాంతి తీసికొనలేదు. ఇతర విద్యార్థులెవ్వరు ఊహింపనైనను లేనిరీతిలో రాత్రిపూట ఎడమచేతితో కూడా బాణములను ప్రయోగించు విధానమును అభ్యాసముచేసి, ప్రవీణుడై గురువునకు కన్న కొడుకు కంటె దగ్గరివాడై 'సవ్యసాచి' బిరుదాన్ని, "బ్రహ్మశిరోనామకము" అనే ప్రత్యేకాస్త్రాన్ని కూడా పొందగలిగాడు. గురువు శిష్యుల మనస్సును వికసింపచేస్తాడు అనటానికి ఇంతకంటె మంచి ఉదాహరణ ఇంకేమికావాలి? (ఇంకా ఉంది)

STUVwxyz

విద్యార్థులు కష్టపడి చదివితే పరీక్షలో చక్కగా ఉత్తీర్ణులు కావచ్చు. కష్టపడి చదవకుండా, “స్వామి! నాకు దండిగా మార్కులు రావాలి” అని కోరితే అనుగ్రహించడానికి దేవుడేమీ అంతపిచ్చివాడు కాదు. నీవు చేసినంతపనికి తగిన ఫలితాన్ని “తథాస్తు” అంటాడు. అయితే నీవు శ్రమపడి పనిచేస్తే దయతో ‘స్పెషల్ గ్రేస్ మార్కు’ ఇవ్వవచ్చు. కనుక ముందు నీ పని నీవు చేయి. నీ పని నీవు చేయకుండా మంచి ఫలితాలను ఆశిస్తే లాభం లేదు. ముఖ్యంగా తెలుసుకోవలసింది ఏమిటంటే జీవితం చాలా విలువైనది. ఇది భగవంతుని గిఫ్ట్.

– బాబా.

# పల్లెసీమలు - పిల్లగాలులు

ఈ మధ్య మా హైదరాబాద్ జిల్లా వాళ్లము సామూహిక గ్రామసేవలు మొదలుపెట్టాము. అంటే సుమారు పది పన్నెండు యూనిట్ల శ్రీ సత్యసాయి సేవా సమితి సేవాదళ్ వారందరూ కలసి ఒక మండలంలోని వివిధ గ్రామాలలో ఒకేసారిగా గ్రామసేవలు చేయటం. దానివల్ల దాదాపుగా ఒక మండలంలో చాలా పల్లెలకు సహాయం చేయగలుగుతాము. ఆ పల్లెలలో వైద్య సహాయం చేయటమేకాకుండా ఆపరేషన్లలాంటివి అవసరమైన పేషంట్లను హైదరాబాద్ తీసుకు వచ్చి వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో చేర్చి వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి, ఆపరేషన్లు చేయించి, దగ్గర ఉండి తిరిగివాళ్ళ వాళ్ళ స్వగ్రామాలకు చేర్చుతుంటాము. ఈ ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క యూనిట్‌వాళ్ళు ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి గ్రామసేవ చేస్తారు. అన్ని యూనిట్ల సమాచారాన్ని తీసుకుని వైద్యులు అనంతరకార్యక్రమం చేపడతారు.

ఇలాటి పథకంలో క్రిందటి ఏడాది 2003, సెప్టెంబరులో నల్గొండ జిల్లా, మాల్ అనే మండలానికి గ్రామసేవకు వెళ్ళాము. మాతో 100 మంది డాక్టర్లు, 400 మంది సేవాదళ్ సభ్యులు ఉన్నారు. దీనిలో భాగంగా హబ్సిగూడా, హైదరాబాద్ యూనిట్‌వాళ్ళము కొడాసపల్లి అనే గ్రామానికి (మాల్, మండలం, నల్గొండ జిల్లా) వెళ్ళాము. అది వర్షాకాలం. అక్కడికి వెళ్ళాక ఆ ఊరి అసలు పేరు "ఖుదా బక్షపల్లి" అని తెలిసింది. ఆ పేరుకు "అల్లా అనుగ్రహం (దయ) పొందిన పల్లె" అని అర్థంట. కాని కాలక్రమంలో సామాన్య జనులనోటిలో నలిగి ఆ పేరు కుదాస్‌పల్లిగా ఏర్పడింది. ఆ పేరే చెప్తోంది ఆ ఊరు భగవంతుని అనుగ్రహాన్ని పొందిందని.

మేము వెళ్ళింది శనివారం. సాధారణంగా శని, ఆదివారాలు రెండురోజులు గ్రామసేవ జరుపుతుంటాము. మేము వెళ్ళేసరికి ఆ ఊరిలో రాజకీయ వాతావరణం సరిగ్గాలేదు. ఆ కలతలవల్ల ఊరివారు మా పనిని సాగనీయలేదు. శనివారం ఏ సేవ మొదలు పెట్టలేకపోయాము. దానికి తోడు వర్షం మొదలయింది. ఆ రాత్రంతా వాన కురిసింది. వర్షానికి ఊర్లో నీళ్ళు నిలబడి బురదవల్ల పనిచేయలేకపోయాము. ఆ పరిస్థితిలో ఆ రాజకీయ కలహాలలో సాయిదేవుని ప్రార్థించడం తప్ప ఏమీ చేయలేకపోయాము. మరునాడు ఆదివారం వాన కొంత వెలిసింది. సేవ ప్రారంభంఅయింది. బాలవికాస్ గురువులు కొందరు పిల్లలను తీసుకుని ఎక్కడయినా స్థలం దొరికితే బాలవికాస్

జరుపుకుందామని వెతకసాగారు. ఒక ఇంటిలో పెద్ద వరండా కనబడింది. ఆ యింటికి వెళ్ళి అడిగారు. ఆ ఇంటి యజమాని పేరు శర్మగారు. ఆయన ఆ ఊరికి మాజీ సర్పంచట. మా టీచర్లు వెళ్ళి ఇలా శ్రీ సత్యసాయి సేవాసంస్థనుంచి వచ్చాము అని, వచ్చిన పని చెప్పారు. "మీ వరండాలో ఒక మూలగా పిల్లలకు కథలు కబుర్లు చెప్పుకుంటాం" అని అడిగారు. ఆయన 'ఠాట్ వీల్లేదు పొండి' అన్నారట. ఏమీ చేయలేక మావాళ్ళు అక్కడినుంచి వచ్చేశారు. వేరే ఎక్కడో, ఎలాగో బాలవికాస్ తరగతులు నడిపారు. మిగిలిన సేవలు కూడా కొన్ని జరిపి, ఎలాగో ఒకలాగ కొంత సేవచేశాము అన్న తృప్తి కొంత, సంతృప్తిగా చేయలేదే అనే అసంతృప్తి కొంత కలిసి, తమ తమానుభవాలను కలబోసుకుంటూ హైదరాబాద్ చేరాము.

STUVwxyz

మా కార్యక్రమంలో భాగం Follow up అంటే, అదే గ్రామానికి మళ్ళీ వెళ్ళి అక్కడ ప్రారంభించిన కార్యక్రమాలు చూసి, వైద్యం చేసిన రోగుల ఆరోగ్యస్థితి కనుక్కోవటంలాటిది చేసాము.

మనకంటె ముందే మనస్వామి :

అప్పుడే ఆపరేషన్ అవసరమైన రోగులను హైదరాబాద్ తెస్తాము. ఇలాంటి సందడిలో ఉండగానే నెలలోపలనే ఆ ఊరి సర్పంచ్ 'లాక్ష్మారెడ్డిగారి' నుంచి మాకు పిలుపు వచ్చింది. "మా గ్రామానికి వచ్చి భజనమండలి" ప్రారంభించండి. మీరు చేసిన సేవకు మాగ్రామంలో వాళ్ళంతా చాలా ఆనందించారు. స్వామి సందేశాలను విని సత్యసాయి మార్గంలో నడవటానికి మా గ్రామ ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. వీలైనంత త్వరగా మా గ్రామానికి రండి" అని పిలిచారు.

రాజకీయపు అల్లర్లతో ఉన్న వాళ్ళ గ్రామంనుంచి వచ్చిన ఈ పిలుపు మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఇంతలో ఎంత మార్పు. ఈసారి మాలోనూ ఉత్సాహం పెరిగింది. ముందుగా వెళ్ళి గ్రామంలో సర్వేచేసి, ఆ ఊరి స్త్రీలతో శ్రీసత్యసాయి వ్రతం చేయించాలని నిర్ణయించాము.

మేము ఈసారి ఆ ఊరు వెళ్ళేసరికి ఊరంతా పండుగ వాతావరణం ఉంది. ఎక్కడ చూసినా పచ్చటి తోరణాలు, ఆహ్వానపు తోరణాలు (Welcome Arches) ఆనందం తాండవిస్తున్న ముఖాలు ఊరిలో అందరూ ఒకరినొకరు సాయిరాం, సాయిరాం అని పలకరించుకుంటున్నారు. పల్లెలో 200 మంది స్త్రీలతో శ్రీసత్యసాయివ్రతం జరిపారు. ఊరందరికీ (2500 మంది జనాభా) విందు భోజనం (నారాయణ సేవకు) ఏర్పాట్లుచేశారు. భజనమండలిని ప్రారంభించి దానికి ఒక ప్రతినిధిని ఏర్పాటుచేశాము. ఆ సభకు ఊరు ఊరంతా తరలివచ్చింది.

ఆ సభలో శ్రీ శర్మగారు (మాజీ సర్పంచ్) అంతకుముందు వాళ్ళ వరండాలో కొద్ది స్థలంలో బాలవికాస్ జరుపుకోవడానికి అంగాకంరించని వ్యక్తి తన ఇంటిని, వరండా పెరటిని శుభ్రం చేయించి, రంగులువేయించి, ఆ ఇల్లు అంతటిని శ్రీసత్యసాయి సేవాసమితికి ఇచ్చేస్తున్నామని ప్రకటించారు. 30’ × 9’ అడుగుల పెద్ద వరండా 10’ × 30’ అడుగుల పెద్దహాలు, పెద్ద పెరటిస్థలం అన్నిటినీ కలిపి “శ్రీసత్యసాయిమందిరం” అని పేరు పెట్టి సంస్థకార్యక్రమాలు జరుపుకోవటానికి పూర్తిగా దానంగా ఇచ్చేశారు. వేదకిమీద మైకులో ఈ నిర్ణయాన్ని చెప్తుంటే వింటున్న సేవాదళ్ సభ్యుల కళ్ళల్లో ఆనందబాష్పాలు ఇది స్వామిచేసిన అద్భుతమైన మిరకిల్. ఒక్కసారిగా అతనిలో ఈ పరివర్తన ఎలా సాధ్యం అయింది? మనసులో ఇలా మార్పు ఎలా సంభవం? అదే స్వామి మిరకిల్ అన్నమాట. ఉండబట్టలేక తరువాత ఆయనను ఎందుకు ఇలా చేశారని అడిగేశాము. ఆయన ఇలా చెప్పారు. మాకు ఏమీ స్థలం ఇయ్యక, సేవకు సహకరించక గడిపిన ఆ రోజు రాత్రి ఆయనకు ఏదో తెలియని ఆందోళన కలిగిందట. కారణం చెప్పలేని, తెలీని బాధతో రాత్రంతా నిద్రపట్టలేదట. స్వామి ఎక్కడినుంచో ఆయన చేసినది సరైనది కాదు అని చెప్తునట్లు అనిపించిందిట. తప్పుచేసినట్లు అనుభూతికలిగిందట. సమాజానికి ఏదైనా మేలుచేయి అని స్వామి చెప్పినట్లు అనిపించి పొద్దునే తన ఆస్థినంతటినీ మంచి పనికి ఇచ్చేయాలనుకున్నాడట. ఏ బంధానికి కట్టుబడక రాత్రికి రాత్రి ఇలాటి నిర్ణయం ఎవరూతీసుకోలేరు? కాని శర్మగారు తీసుకున్నారు.

ప్రపంచంలో ఇలాటివి ఎవరికీ తెలియకుండా, ఏ ప్రచారం లేకుండా ఎన్నో అద్భుతాలు జరుగుతున్నా స్వామి నిశ్శబ్దంగా మనసులు మార్చటం (Transformation) అనే ఈ అద్భుతాన్ని మేము చూడగలిగినందుకు సంతోషంతో స్వామికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ హైదరాబాదు తిరిగి వచ్చాము. ఆ పల్లె పేరు ఖుదాబక్ష్ పల్లె మనం ఉడతాభక్తిగా సేవ చేస్తున్నామన్న ఆనందం మనకు ఇవ్వటానికి మనకు సేవా అవకాశం ఇస్తున్నారుగాని అసలు చేస్తున్నది స్వామేకదూ! మనం వెళ్ళాలను కునేచోటికి మనకంటే ముందే మనస్వామి చేరిఉంటారని మరొక్కమారు ఋజువు అయింది కదూ!